

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

## బాధిత కుటుంబానికి రెడ్యానాయక్ పరామర్శ

మరిపెడ, డిసెంబర్ 14 : మండలంలోని అనేపురం గ్రామంలో గురువారం అనారోగ్యంతో జాటోత్ భావ్‌సింగ్ మృతి చెందాడు. విషయం తెలుసుకన్న మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆయన మృత దేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకుడు ఆయూబ్ పాషా, స్థానిక సర్పంచ్ బిక్కూనాయక్, కృష్ణ పాల్గొన్నారు.

## ఎంపీటీసీని పరామర్శించిన రెడ్యానాయక్

నర్సింహులపేట, డిసెంబర్ 14 : మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ పాతూరి మధురెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానలో గుండెకు సంబంధిత చికత్స చేసుకుని తిరిగి ఇంటికి రాగా, గురు వారం మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ పరామర్శించారు. ఆనారోగ్యంకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ వెంకన్న, వెంకట్ రెడ్డి, వెంకన్న, లింగ్యానాయక్, శ్రీశైలం, వీరూనాయక్ ఉన్నారు.

## జీడీఎస్ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



ధర్నా చేస్తున్న జీడీఎస్ ఉద్యోగులు

నర్సింహులపేట, డిసెంబర్ 14 : జీడీఎస్ (గామీణ డాక్ సేవకులు) ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడీఎస్ ఉద్యోగులకు నాలుగు గంటల సమయం పేరుతో రోజులో 8 నుంచి 10 గంటల విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. 8 గంటల పనితో పాటు మా గ్రామీణ తపాలా ఉద్యోగులు రిటైరైన వారికి పింఛన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జీడీఎస్ ఉద్యోగులు ఉమేశ్, మధు, షరీఫ్, ఉప్పలయ్య, సంతోశ్, సోమలింగం, దేవేందర్, దేవధానం, మహేశ్ ఉన్నారు.

## గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్ ఏర్పాటు

కేసముద్రం, డిసెంబర్14 : మండలంలోని కల్వల ప్రభుత్వ పాఠశాలలో గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయుడు బం డారు నరేందర్ తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో కన్వీనర్‌గా రోజారాణి, ప్రతి తరగతి నుంచి ఇద్దరు విద్యార్థునులను, ఒక్క మహిళా కానిస్టేబుల్‌ను సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు వివిధ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని, సమస్యలను చెప్పుకోవడానికి ఇబ్బందులు పడవద్దని సూచించారు. బాల్య వివాహాల నిర్మూళనకు కృషి చేయాలన్నారు. సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని, అపరిచిత వ్యక్తులతో చాటింగ్ చేయవద్దని సూచించారు. డీపీలుగా వ్యక్తిగత ఫొటోలు పెట్టుకోవద్దని, వాల్సాప్‌లో ఫొటోలను పంపించకూడదని తెలిపారు. ఈ సమావేశంలో కానిస్టేబుల్ అరుణ, ఉపాధ్యాయులు జ్యోతి, రత్నమాల ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పెద్దవంగర, డిసెంబర్ 14 : మండలంలోని కొరిపెల్లి గ్రామానికి చెందిన ఎర్ర ఎల్లమ్మ ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబానికి గురువారం గ్రామానికి చెందిన యాదవ సంఘ శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన యూత్ సభ్యులు ఆర్థికంగా చేయూతగా 50 కేజీల బియ్యాన్ని అందించారు. యూత్ సభ్యులు సాకి నరేశ్, దేశబోయిన నరేశ్, చేన్నబోయిన రవీందర్, మహేశ్, పాక దయాకర్, సాయి కృష్ణ, దేశబోయిన కుమార్, చెన్నబోయిన నరేశ్, యాకన్న పాల్గొన్నారు.

## శబరిమలకు అయ్యప్ప స్వాములు

బయ్యారం డిసెంబర్ 14 : మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు గురువారం శబరిమలకు పయనమయ్యారు. 41 రోజుల అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు నియమ, నిష్టలతో భక్తి పారవశ్యంలో దీక్ష పూర్తి చేశారు. స్థానిక కోందండ రామ స్వామి ఆలయంలో గురు స్వామి పూర్ణ స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పుర వీధుల్లో అయ్యప్ప నామస్మరణతో శబరిమలకు తరలివెళ్లారు. స్వాములు కార్తీక్, రమేశ్ రెడ్డి, వీరన్న, అనిల్, నరేశ్, వెంకటేశ్వరావు, సుమన్, వీరారెడ్డి, వీరభద్రం ఉన్నారు.

# ధాన్యానికి బోనస్ అందించాలి

**డీసీసీబీ డైరెక్టర్ యాదగిరి రెడ్డి**

మరిపెడ, డిసెంబర్ 14 : వరి సాగు చేసిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్వింటాకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని ఇచ్చిన హామీని తక్షణమే నేరవేర్చాలని డీసీసీబీ డైరెక్టర్ చాపల యాదగిరి రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధరకు అదనంగా రూ.500 డిసెంబర్ 9 నాటికి అందిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ హామీని గుర్తుజేశారు. జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో వరిసాగు చేసిన రైతులు పంటలు కోసుకుని ప్రభుత్వం అందించనున్న బోనస్ కోసం ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2230, కామన్ గ్రేడ్ రూ. 2200 ప్రకటించిందని, రాష్ట్ర ప్రభుత్వం అందజేసే రూ.500లతో కలిపి రూ.2700 అందుకునేందుకు ఆశగా ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాటు రైతుబంధు పథకం సైతం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు రూ.15 వేలు ఎకరాకు అందజేయాలన్నారు. రబీ పంటలు సాగు చేసుకునేందుకు అన్నదాతలు సన్నద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. నవంబర్‌లో పడాల్సిన రైతుబంధు డబ్బులు నేటికి అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చాపల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు బాలకిషన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ యాదగిరి రెడ్డి

# నాణ్యమైన భోజనం అందించాలి

దంతాలపల్లి, డిసెంబర్ 14 : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని ఎంపీడీవో విజయలక్ష్మి నిర్వాహకులకు సూచించారు. మండల కేంద్రంలోని యూపీఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులకు అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని లేకుంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం పాఠశాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం పక్కనే మరుగుదొడ్లు ఉండడంతో దుర్వాసన వస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో పరిశీలించి, అంగన్‌వాడీ కేంద్రంను మారో గదికి మార్చాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంపీవో అప్సార్‌పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దంతాలపల్లి: మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి

### అక్షర జ్ఞానం కోసం లక్ష్మీసరస్వతీ పూజ

తొర్రూరు: కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలో అక్షర జ్ఞానం కోసం లక్ష్మి సరస్వతీ పూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయిపెల్లి యాకయ్య ఉపాధ్యాయులతో కలిసి గురువారం సరస్వతీ మాతకు పూజలు చేశారు. ఓంకార నాదం చేస్తూ గురువులతో ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటి అనే అంధకారాన్ని దీపం తన వెలుగు ద్వారా పారద్రోలినట్లు అజ్ఞానం అనే చీకటిని అక్షరం అనే జ్ఞానం ద్వారా పారద్రోలి సమాజంలో వెలుగు నింపవచ్చున్నారు. ఈ అక్షర యజ్ఞంలో విద్యార్థుల తల్లిదండ్రులు, సమాజంలోని పెద్దలు, యువత పాత్ర చాలా కీలకమైనదని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా పంటలన్నీ ఇంటికి వచ్చి అందరూ సంతోషంగా ఉండే సమయంలో జరుపుతామన్నారు. పిల్లలు బాగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సర్పంచ్ రమేశ్ అన్నారు. పాఠశాలలో రంగు రంగుల పూల మధ్య దీపాలు పిల్లలకు ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని కలిగించింది. అనంతరం పిల్లలు, ఉపాధ్యాయులు కలిసి నృత్యాలు చేశారు. ఉపాధ్యాయులు దామోదర్, సునీత, జ్యోతి, గమ్మి పాల్గొన్నారు.



తొర్రూరు : సరస్వతీ పూజ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు యాకయ్య, విద్యార్థులు



బడి బటయ పిల్లల గుర్తింపు సర్వే చేస్తున్న సీఆర్పీ వీణ

## కొనసాగుతున్న బడిబయట పిల్లల గుర్తింపు సర్వే

తొర్రూరు, డిసెంబర్ 14 : విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బడి బయట పిల్లల గుర్తింపు సర్వే మండల వ్యాప్తంగా కొనసాగుతోంది. గురువారం మండలంలోని నాంచారిమడూరు, గుడిబండ తండా, సోమారం తదితర గ్రామాల్లో బడిబయట పిల్లల గుర్తింపు సర్వే నిర్వహించారు. సీఆర్పీ వీణ మాట్లాడుతూ గ్రామాల్లో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించే ప్రక్రియను చేపడుతున్నామని, సర్వేలో బడి బయట ఉన్న 6 నుంచి 14 ఏండ్ల వరకు, 15 నుంచి 19 ఏండ్ల వరకు పిల్లలను గుర్తించి విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రబంధ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయనున్నామన్నారు. బడి బయట పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని పేర్కొన్నారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించడమే లక్ష్యమన్నారు. 2024 జనవరి 10 వరకు సర్వే కొనసాగుతుందన్నారు. ఈ సర్వేలో సీఆర్పీలు కల్పన, రాధిక, భాస్కర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు కలిగి ఉండాలి

మరిపెడ, డిసెంబర్ 14 : ఓటుహక్కు వినియోగం కోసం 18 ఏండ్లు వయో ప్రాయం కలిగిన వారు ఓటుహక్కు కోసం స్థానిక బీఎల్‌వోలను సంప్రదించాలని తహసీల్దార్ సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటుహక్కు విధిగా పొంది తప్పక వినియోగించుకోవాలని తెలిపారు. రెవెన్యూ, ఐసీడీఎస్, బీఎల్‌వోలు గ్రామా ల్లో క్షేత్ర స్థాయి పర్యటించి, ఓటుహక్కు కలిగిన యువతీ యువకులకు ఓటుహక్కు కల్పించాలన్నారు.

## పత్తి తీసేసి.. మక్కజొన్న సాగు

నర్సింహులపేట, డిసెంబర్ 14 : వాన కాలంలో పత్తి సాగు చేశారు. చీడపీడల కారణంగా పత్తి చేను కొంత వరకు చేతికి వచ్చినా.. తుఫాన్ కారణంగా పత్తి నష్టం జరిగింది. వాన తగ్గిన వెంటనే రైతులు పత్తి తీసేసి మక్కజొన్న సాగు చేస్తున్నారు. మక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు ముందస్తుగా వ్యవసాధికారులు చీడపీడల నివారణపై అవగాహ కల్పించాలని రైతులు కోరుతున్నారు.



కొమ్ములవంచలో మక్కజొన్న విత్తనం వేస్తున్న రైతులు

## మొక్కల పెంపకానికి జాగ్రత్తలు తీసుకోవాలి

నర్సింహులపేట, డిసెంబర్ 14 : మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలని ఎంపీవో సోంలాల్ సూచించారు. గురువారం మండలంలోని బాసుతండా పంచాయతీ పరిధిలో నర్సరీలో మొక్కలు పెంచేందుకు కూలీలతో బ్యాంగుల్లో మట్టిని నింపే పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 గ్రామ పంచాయతీల పరిధిలో 12 వేల మొక్కల చొప్పున రూ. 2 లక్షల 62 వేల మొక్కలు పెంచనున్నట్లు తెలిపారు. పండ్లు, పూల మొక్కలతో పాటు రోడ్డుకు ఇరువైపులా నిండనిచ్చే మొక్కలు పెంచనున్నట్లు తెలిపారు. మొక్కల పెంపకం కోసం గడ్డలు లేకుండా మట్టిలో పశులపేడ, కంపోస్టు ఎరువులు కలపాలని సూచించారు. ఏపీవో భూపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మౌనిక, వెంకట్రామ్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంపీవో సోంలాల్

## మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

గార్ల, డిసెంబర్ 14: హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి బాధ్యతలు స్వీకరించి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గురువారం పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు, గుండా వెంకటరెడ్డి, జాటోత్ వీరన్న, రమేశ్, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ కుమార స్వామి, కాలనీ వాసులు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 14 : పట్టణ కేంద్రంలోని 29వ వార్డ్ మందుల బజారు యందు గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలకు ప్రముఖ వైద్యులు కుమార స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాలనీ పిల్లలు వినూత్న రీతిలో డాన్సలు చేశారు. ఈ కార్యక్రమంలో శంతన్ రామరాజు, శ్రావణ్, తిరుపతిరెడ్డి, రాందాసు పాల్గొన్నారు